విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 08, జనవరి 2023

అక్రమ బదిలీ ని ఆపకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం

విశాలాంధ్ర-డోన్ : ప్యాపిలి మండలం హెచ్‌ఆర్ పల్లి గ్రామ అంగన్వాడి టీచర్ పుష్పలత అక్రమ బదిలీని ఆపాలని తక్షణమే

ఆపాలని సిపిఐ మండల కార్యదర్శి ఎస్. పులి శేఖర్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్ లు అన్నారు. శనివారం సిడిపిఓ కార్యాలయం ఎదుట పుష్పలత బదిలిని ఆపాలని మద్దతుగా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు నియోజకవర్గం అధ్యక్ష లు పుల్లయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఆర్ పల్లి గ్రామ అంగన్వాడి టీచర్ పుష్పలతకు భర్త వేధింపులు ప్రాణహాని ఉన్న కారణంగా ఐ సి డి ఎస్ పిడి కి మరియు కలెక్టర్కి మొరపెట్టుకొని సీతమ్మ తండా నుంచి హెచ్ఆర్ పల్లెకు బదిలీ చేవించుకోవడం జరిగిందని అన్నారు. హెచ్ఆర్ పల్లెకు బదిలీ అయిన నాలుగు నెలల తర్వాత,సీతమ్మ తండాకు రాజకీయ పలుకుబడీతో బదిలీ చేయడం సరైనది కాదన్నారు. బదిలీ ఆపి తిరిగి హెచ్ఆర్ పల్లెలోనే విధులు కొనసాగించేలా ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు. లేనియెడల అధికార పార్టీ నాయకుల ఆగడాలకు, అధికారుల నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేంద్ర,నాయకులు రామ్మోహన్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి విజయ్ ,మహిళా సమైక్య నాయకురాలు హసీనా,శ్రీనివాసులు, బోసు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బనగానపల్లి: ప్యాపిలి మండలం హెచ్ ఆర్ పల్లి గ్రామ అంగన్వాడి టీచర్ పుష్పలత అక్రమ బదిలీని ఆపాలని ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. శివ బాలకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక బనగానపల్లి ఏఐటియుసి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమహిళా సమైక్య నాయకురాలు రామసుబ్బమ్మ,సిపిఐజిల్లా సమితి సభ్యులు సంజీవులు,ప్రజానాట్యమండలిజిల్లా కార్యదర్శి ఏ శివయ్య, గిరిజన సమాఖ్యజిల్లా అధ్యక్షులుకాలింగిరి రాముడు,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిఎర్రి స్వామి పాల్గొన్నారు.

ఇంచార్జ్ పాలన ఎన్నాళ్లు...?

విశాలాంధ్ర - చాగలమర్రి : మండల పోలీస్ స్టేషన్



లో ఎస్ఐ స్థానం ఖాళీగా ఉంది.చాగలమర్రి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న రమణయ్య గత రెండు నెలల క్రితం దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళడంతో ఇక్కడ స్థానం ఖాళీ అయ్యింది.దీంతో చాగలమర్రి ఇంచార్జ్ ఎస్ఐ గా ఉయ్యాలవాడ ఎస్ఐకి అదనపు బాధ్యతలు అప్పగించారు.మండలంలో 19 పంచాయితీలు, 13 మజారా గ్రామాలు ఉన్నాయి.ఆళ్లగడ్డ నియోజక వర్గంలో చాగలమర్రి అతి పెద్ద మండలం. ఒకప్పుడు చాగలమర్రి ఎస్ఐగా రావడానికి పోటీ పడేవారు.కానీ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో చాగలమర్రికి రావడానికి జంకే పరిస్థితి నెలకొంది.మండలం లో అనుకోని సంఘటనలు జరిగితే పరిస్థితి ఏందని పలువురు భావిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నూతన ఎస్ఐని నియమించాలని పలువురు కోరుతున్నారు.

రైతులను ఆదుకోకపోతే ఎంపీ పోచా ఇంటిని ముట్టడిస్తాం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లాలో నకిలీ సీడ్స్ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఇప్పటికే రైతు



లు తీవ్రంగా నష్టపోయి అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉన్నా నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి గాని ప్రభుత్వ వ్యవసాయాధికారులు గాని స్పందించకపోవడం దుర్మార్గమని,వెంటనే నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకొనకపోతే అందుకు నిరసనగా ఎంపి పోచా ఇంటిని ముట్టడించి రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.రంగనాయుడు పిలుపునిచ్చారు. నంద్యాల సీపీఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడుతో పాటు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ సుబ్బరాయుడు,డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఇప్పటికే పలు మండలాల్లో రైతులు నకిలీ విత్తనాలతో నష్టపోయి ఏ పంట తమ పొలాల్లో వేయలో తెలియక ఆందోళన చెందుతున్నారని, పట్టణంలో పదుల సంఖ్యలలో సీడ్స్ విత్తనాల ప్రాసీడింగ్ ఫ్యాక్టరీలున్నా వాటి మీద అధికారులు పరిశీలించకుండా ఉండడంతో వాటిలో కూడా నకిలీ విత్తనాలు తయారవుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా నకిలీ విత్తనాలపై వ్యవసాయ అధికారులు నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా నంద్యాల ఎంపి పోచా నకిలీ విత్తనాల తయారు చేస్తున్న ముఠాకు నాయకుడిగా వ్యవహరిస్తు నడవడం వల్ల సిపిఐ పార్టీ నష్ట పరిహారం చెల్లించే విధంగా పోరాటం చేసేందుకు జనవరి 9వ తేదీ జిల్లా కార్యవర్గం జిల్లా సమితి సమావేశంలో తీర్మాహించుకొని పోరాటేందుకు సన్నద్ధమవుతున్నామని తెలిపారు.

స్టేట్ లెవెల్ టోర్నమెంట్‌లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - నంద్యాల : కర్నూల్ నందు నిర్వహించిన షాప్ లిక్ అథ్లెటిక్స్

స్టేట్ లెవెల్ టోర్నమెంట్ నందు 4x100 మీటర్ల పరుగుపందెంలో రావుస్ విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని సాధించారని కళాశాల చైర్మన్ శ్రీ ఏఎంవి అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ రాహుల్ భాష, వెంకట పవన్ ను అభినందించారు. మా కళాశాల నందు అత్యుత్తమైన విద్యతో పాటు క్రీడారంగము నందు కూడా విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మా విద్యార్థులు ఇద్దరూ కూడా ఓపెన్ క్యాటగిరి నందు పాల్గొని ద్వితీయ స్థానాలు సాధించడం గర్వకారణమన్నారు. ఈ ఇరువురి విద్యార్థులు జిల్లా స్థాయి నందు పాల్గొని స్టేట్ లెవెల్ కు అర్హత సాధించి తర్వాత ద్వితీయ స్థానాలను సాధించడం జరిగిందని తెలిపారు. ఈనెల 18వ తారీఖున శ్రీకాకుళం నందు స్కూల్ గేమ్ ఫెడరేషన్ స్టేట్ లెవెల్ వారు నిర్వహించు పోటీలో కూడా పాల్గొనబోతున్నారన్నారు. ఈ ఇరువురి విద్యార్థులకు కూడా కళాశాల ఫీజు నందు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రోడ్డు సుంకయ్య, ఫిజికల్ డైరెక్టర్, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నాణ్యత లోపిస్తే చర్యలు

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని డిప్యూటీ డీఈవో మహమ్మద్ బేగ్ హెచ్చరించారు. మండలంలోని చిన్నవంగలి జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలని తెలియజేశారు.విద్యార్థుల హాజరును బట్టి ఆహార పదార్థాలు తయారు చేయాలన్నారు. నాణ్యమైన కోడిగుడ్లను మాత్రమే విద్యార్థులకు సక్రమంగా పంపిణీ చేయాల న్నారు. పాఠశాలలో మౌలిక వసతులను పరిశీలించి ఉపాధ్యాయుల, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.చాగలమర్రి పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు రాస్తున్న ఎస్-1పరీక్షలను పరిశీలించారు. నాడు-నేడు కింద చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో అనురాధ, ప్రధానోపాధ్యాయులు జీవయ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1 వైసీపీకి వర్తించదా...?

విశాలాంధ్ర-పాణ్యం : అరాచక పాలనకు ముగింపు పలుకుదాం .. జిల్లా టిడిపి

అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి రాష్ట్రంలో చంద్రబాబునాయుడు పర్యటనలకు స్వచ్ఛందంగా ప్రజలు వస్తుంటే చూసి ఓర్వలేక ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటినీ తెచ్చిందని,జీవో నెంబర్ ఒకటి వైసీపీ మంత్రులకు,నాయకులకు వర్తించదా అని నంద్యాల టిడిపి అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో టిడిపి నాయకులు,కార్యకర్తలతో గౌరు వెంకట్ రెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు చేసింది ఏమీ లేదని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాంన్నారు.వైసిపి నాయకులు భూదందాలు,ఆక్రమణలు,మట్టి తవ్వకాలతో వేల రూపాయలు సంపాదిస్తూ ప్రజలను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.వైసిపి ప్రభుత్వం రైతు,ప్రజా నిరుద్యోగ,ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును గెలిపించుకుందామని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు జయరాం రెడ్డి, టిడిపి నాయకులు రమణమూర్తి,శంకర్ రెడ్డి,ఇప్ప సుధాకర్,శివ శంకర్ రెడ్డి,గుజ్జల సుబ్బయ్య,వెంకటాద్రి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: అడ్డు అదుపు లేకుండా కాలుష్యాన్ని వదులుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ నాయకులు దావిద్ డిమాండ్ చేశారు. శనివారం అల్ట్రాటెక్ పరిశ్రమ పరిసర గ్రామాలైన తుమ్మలపెంట,బందార్లపల్లి,అంకిరెడ్డిపల్లి గ్రామాలలో పర్యటించారు.ఆయన మాట్లాడుతూ అల్ట్రాటెక్ యాజమాన్యం కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను తుంగలో తొక్కి ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. సరైన చర్యలు తీసుకోకపోవడంతో సిమెంట్ పరిశ్రమ వల్ల వెలువడుతున్న దుమ్ము దూళితో వాయు కాలుష్యం ఏర్పడి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతున్నారన్నరు. పరిశ్రమ వలన త్రాగునీరు కూడా కలుషితమవుతున్నదని తెలిపారు. వాయు జల కాలుష్య నికి కారణమవుతున్న పరిశ్రమపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని లేదంటే బాధిత గ్రామాల ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని తెలిపారు. ఇప్పటికే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వాయు కాలుష్యంతో శ్వాస కోస వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు.

చిన్న వ్యాపారులకు స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర-డోన్ : డోన్ పట్టణంలో అంబేద్కర్ కాలనీ మరియు రోడ్డుపక్కల ఉన్నటువంటి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న కుటుంబాలను నిర్దాక్షణంగా ఖాళీ చేయించడం సరైన కాదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కౌన్సిలర్ పి.సుంకయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఎస్.పులి శేఖర్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోటా రాముడు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పుల్లయ్య, అబ్బాస్‌లు అన్నారు. శనివారం రైల్వే ఏ డి ఈ ఎన్ కి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా చిన్న వ్యాపారాలు, కులవృత్తులను నమ్ముకొని కుటుంబాలను పోషించుకుంటున్నారని వారు ఆయనకు తెలిపారు. ఈ విధంగా తొలగించడం వల్ల ఇక్కడ ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ కులాలకు సంబంధించిన వారే ఎక్కువ మంది చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని వారన్నారు. అధికారులు తక్షణమే

సంబంధించి ఇక్కడ నివాసం ఉంటున్న నిరుపేదలకు ప్రత్యామ్నాయ స్థలం చూయించి వారిని ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా షాపులు నష్టపోయినటువంటి వారికి నష్టపరిహారం చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. తక్షణమే అధికారులు స్పందించి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని వారు రైల్వే అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

2 వేల టిడ్కో గృహాలు పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణ పేద ప్రజల సొంతింటి కలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సాకారం చేశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అంజాద్ బాషా పేర్కొన్నారు. శనివారం నంద్యాల ఎస్సార్బిసి కాలనీలో టిడ్కో గృహ సముదాయాలను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, ఎంపి పోచ బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, ఎ.పి.టిడ్కో చైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్, జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, టిడ్కో డైరెక్టర్ నాగేశ్వరి, మున్సిపల్ చైర్మన్ మాబునిసా, 42 వార్డుల కౌన్సిలర్లు, మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా పట్టణ పేద ప్రజల సొంతింటి కలను రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. నంద్యాల పట్టణంలో పేదలందరికీ రూపాయి ఖర్చు లేకుండా టిడ్కో గృహాల తాళాలను, రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామన్నారు. నవరత్నాల మేనిఫెస్టోలో

పేదలందరికీ ఇల్లు కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇంటి పట్టాలు మంజూరు చేశామన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ పట్టణంలో ఇళ్లు లేక నానా ఇబ్బందులు పడుతున్న పేదలకు టిడ్కో గృహాలిచ్చి సొంత ఇంటి యజమానులు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాల కోసం 4 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలోమునిసిపల్ కమీషనర్ రవిచంద్రారెడ్డి, టిడ్కో సూపరెంటెండింగ్ ఇంజనీర్ రాజశేఖర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణ, సి.ఎల్.టి.సిలు శంకర్, రామసుబ్బయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేష్ నాయక్, కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గృహాల పంపిణీ పేరుతో మోసం

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయినా కూడా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టిడ్కో గృహాలలో మౌలిక వసతులు కల్పించి లబ్దిదారులకు అందించడంలో ఘోరంగా విఫలం కావడం జరిగిందని నంద్యాలలో సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ నాయకులు రవికుమార్, సిపిఐ నాయకులు అజీస్ భాష తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ముఖ్యంగా సిపిఐ గా టిడ్కో గృహాలు పూర్తి చేసి త్వరగా లబ్దిదారులకు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపునిస్తే అధికారులు నిలువ ఉన్న 10 శాతంలో ఒక్క శాతం ముందుకుపోవడం జరుగుతుందని, ఇలా ఈ మూడున్నర సంవత్సరంలో 90 శాతం పూర్తయిన గృహాలలో కొంత శాతం కూడా జరగలేదని, ఇప్పుడు ఆర్భాటంగా ప్రభుత్వం, అధికార యంత్రాంగం నంద్యాలలో లబ్దిదారులకు

2000 గృహాలు బాధితులకు పంపిణీ చేస్తామని చెబుతున్నారు కానీ సిపిఐగా మేము పరిశీలనకు పోయినప్పుడు అక్కడ సరియైన రోడ్లు లేవు, డ్రైనేజీ వ్యవస్థ లేదని, కొన్ని రూములలో డోర్లు బిగించలేదని, లెట్రిన్ బాత్రూములు పూర్తి కాలేదని, బయట కంపచెట్లతో అడవిని తలపించే విధంగా ఉన్నదని కానీ టిడ్కో గృహాలకు పైన రంగుతో మెరుపులు దిద్దినారని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం,అధికార యంత్రాంగం ఈరోజు పెట్టే ఆర్భాటాలకు ప్రజాధనాన్ని వృధాగా ఖర్చు పెట్టే బదులు టిడ్కో గృహాలలో నిలిచిన పనులు పూర్తి చేసి గృహాలలో నివసించే ప్రజలు ఏ ఇబ్బంది పడకుండా అన్ని వసతులు కల్పించి డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గృహ నిర్మాణాలు ప్రారంభించాలి

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: జగనన్న లేఅవుట్ కాలనీలలో గృహ నిర్మాణాలు

ప్రారంభించాలని హౌసింగ్ డిఈ నాగరాజు లబ్ధిదారులకు సూచించారు. శనివారం మండలంలోని హరివరం గ్రామంలో హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా మండల కమిటీ అధికారులతో కలిసి జగనన్న లేఅవుట్ కాలనీ సందర్శించారు. కాలనీలో 60 మంది లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. నిర్మాణాలు ఇప్పటివరకు చేపట్టకపోవడంతో లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లోగా నిర్మాణాలు చేపట్టేలా అవగాహన కల్పించడంతో కొంతమంది లబ్ధిదారులు సుముఖత వ్యక్తం చేశారు. డిఈ మాట్లాడుతూ నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు కావలసిన మౌలిక వసతులు నీటి సరఫరా, విద్యుత్, రహదారులు, ఇసుక, సిమెంట్, స్టీల్, తదితర సామాగ్రిపై లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు జగనన్న కాలనీలను సందర్శించడం జరుగుతూ ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు,పిఆర్ ఏఈ రామకృష్ణారెడ్డి, విఆర్ఓ గోపాల్, సర్పంచ్ నడిపెన్న, మాజీ గ్రామ సర్పంచ్ తరిగోపుల ప్రసాద్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1ని తక్షణమే రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన జీవో నెంబర్ 1 ని

తక్షణమే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ మైనార్టీ కార్యదర్శి శంశుల్ హక్ డిమాండ్ చేశారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైయస్ జగన్ కూడా పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు మీరు అధికారంలో వచ్చాక తుగ్లక్ పాలన, ఒక బ్రిటిష్ పాలన మాదిరి చేస్తున్నారని విమర్శించారు. కొత్త కొత్త జీవోలు తేవడం ప్రతిపక్షాలను భయభ్రాంతు లను చేయడము, ప్రతిపక్షాలను మాట్లాడకుండా చేయడం కోసమే మీరు జీవో నెం. 1 తెచ్చారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లో ముస్లిం మైనార్టీ సబ్సిడీ లోన్లు ఎన్ని ఇచ్చారని ప్రశ్నించారు. ఆళ్లగడ్డలో ముస్లిం మైనార్టీలకు ఎటువంటి లోన్లు రాలేదని ఆయన మండిపడ్డారు. మీరు అధికారంలో రాకముందు ముస్లింల కోసం ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ఇంతవరకు దానిని అమలు చేయలేదన్నారు. మైనార్టీ దుల్హన్ పథకం మీద ఎటువంటి షరతులు లేకుండా ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ముస్లింలకు ఏవైతే మీరు ఇచ్చిన హామీలు అవి తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారన్నారు.

గ్రామాలను వదిలి వలస వెళ్ళవద్దు

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: మండల పరిధిలోని గ్రామాల ప్రజలు వలస వెళ్ళవద్దని ఎంపిడిఓ మోహన్ కుమార్ పేర్కొన్నారు.మాట్లాడుతూ గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులను ప్రారంభించడం జరిగినదన్నారు. ప్రజలు ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లను పనులు నమోదు కొరకు సంప్రదించవలసినదిగా కోరారు.వలస పోకుండా పనులను చేయుటకు అవకాశం కలుగజేస్తామని తెలియజెశారు. ఈ సమావేశంలో ఏపీడీ అన్వర్ బేగం, ఏపీఓ నాగమ్మ, పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-అవుకు : పట్టణంలోని చాకలిపేటకు చెందిన చాకలి మెట్టుపల్లి మద్దిలేటి (50) అనే వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చాకలి మెట్టుపల్లి మద్దిలేటి అనే వ్యక్తి త్రాగుడుకు అలవాటు పడి ప్రతిరోజు తాగుతూ ఆరోగ్యము క్షీణించడంతో అతని మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో చనిపోతాను అంటూ బెదిరించేవాడని ఆకోణంలోనే శనివారం ఉదయము ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలోని సాంకేతిక గృహం ఆఫీస్ పక్కన ఉన్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై మృతుడి కుమారుడు మధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నిజాలు నిర్భయంగా రాసే పత్రిక విశాలాంధ్ర

విశాలాంధ్ర-బనగానపల్లె: నిజాలు నిర్భయంగా రాసే ఏకైక జాతీయ పత్రిక విశాలాంధ్ర పత్రిక మాత్రమేనని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్

రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు విశాలాంధ్ర పత్రిక 2023 నూతన సంవత్సరం క్యాలండర్‌ను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి,మరియు పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి కార్యాలయంలో బిసి రాజారెడ్డి,బిసి రామనాథ్ రెడ్డి కార్యాలయంలో బిసి రామనాథ్ రెడ్డి వేరువేరుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో విశాలాంధ్ర పత్రిక రాజీ లేని పోరాటం చేస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహీద్ హుస్సేన్,నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు టంగుటూరు సీనయ్య,కాపులపల్లి సర్పంచ్ తులసి రెడ్డి,పట్టణ ఉపసర్పంచ్ బురా నుద్దీన్,పట్టణ అధ్యక్షుడు ఖాసీంబాబు, యాగంటిపల్లె ఉపసర్పంచ్ మౌలీశ్వర్ రెడ్డి, వార్డు మెంబర్స్ వెల్కమ్ ఆల్తాఫ్,అత్తర్ కలం,అమర్ నాథ్ రెడ్డి,క్రైప రఘునాథ్ రెడ్డి,శంకేశ్వరరెడ్డి,గోపాల్ రెడ్డి,శివరామిరెడ్డి,హరి కుమార్ రెడ్డి, గుండం నాగేశ్వరరెడ్డి, భూషన్న, రాయలసీమ సలాం, నరసింహారెడ్డి, సుబ్బారెడ్డి, అబ్బాస్ అలీ, విష్ణువర్ధన్ రెడ్డి, విశాలాంధ్ర రిపోర్టర్ గుండం హరికృష్ణ పాల్గొన్నారు.

కుక్కలు బాబోయ్...జాగ్రత్త

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో వీధి కుక్కలు విలయతాండవం చేస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ముఖ్యంగా కుక్కలు చిన్నారులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని ఎస్వి ప్యాలెస్ వీధి, గాయత్రి నగర్ వీధి, టీబీ రోడ్, టీచర్స్ కాలనీ, పడకండ్ల, ఆచారి కాలనీ తదితర కాలనీలలో ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో వీధి కుక్కలు ఉంటున్నాయి. రాత్రి సమయాల్లో కాకుండా ఉదయం పూట కూడా చిన్నారులు ఒకరుగా రోడ్డుమీదికి వచ్చిన పెద్దలు కూడా ఒక్కరుగా వచ్చిన కుక్కలు వారిపై దాడి చేసి ప్రతాపం చూపిస్తున్నాయి. రాత్రిపూట, తెల్లవారుజామున పరిస్థితి మరి ఘోరంగా తయారైంది. మోటార్ సైకిల్ పై వెళ్తుంటే వెంటపడి దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి. శనివారం ఉదయం ఎస్వి ప్యాలెస్ వీధికి చెందిన హుస్సేన్ అనే బాలుడు వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. ముఖం మీద, మోకాలి మీద తీవ్రంగా రక్కడం జరిగింది. వెంటనే ఆ పిల్లాడిని ప్రభుత్వ వైద్యులకు తరలించి చికిత్స చేయించామని చిన్నారి తల్లిదండ్రులు పేర్కొన్నారు. వీధి కుక్కల బారి నుండి పిల్లలను, పెద్దలను కాపాడాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేశామన్నారు. అలాగే మున్సివల్ కమిషనర్ దృష్టి కూడా తీసుకెళ్లమన్నారు. వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కుక్కలను పట్టణంలో లేకుండా చేయాలని పలువురు కోరుతున్నారు.

ఉపాధ్యాయుడు దస్తగిరికి శ్రద్ధాంజలి

విశాలాంధ్ర-డోన్ : డోన్ మండల పరిధిలోని దేవరబండ మండల పరిషత్

ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు యస్.దస్తగిరి అనారోగ్యంతో మృతిచెందారు. గతకొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. అయన మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, అయన ఆత్మకు శాంతి కలగాలని, ఎస్టీయూ డోన్ మండల శాఖ తరుపున రాష్ట్ర పూర్వ అధ్యక్షులు షణ్ముర్తి, రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్, నాయకులు రమణ, మౌలాలి, సి. శ్రీనివాసులు, శివ ప్రసాద్, శ్రీనివాస కుమార్, నందప్ప, హుస్సేన్, భాస్కర్, రామ్ మోహన్, విశ్వనాథ్, పరమేష్, మద్దిలేటి, నాగన్న, రామదాసు తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

మెనూ ప్రకారం భోజనాన్ని ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-రుద్రవరం : విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాగిరెడ్డిపల్లె లోని ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడి కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు.ఆయన విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని,నాడు నేడు క్రింద జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించే జగనన్న గోరుముద్దలో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పి ఆర్ ఐ ఏ ఈ, పంచాయతీ సెక్రెటరీ శిరీష, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిబ్బంది ఉన్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర- శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్ర శక్తిపీఠంగా విరజిల్లుతున్న శ్రీశైలం మహా క్షేత్రంలో మహాశివరాత్రి ఏర్పాట్లు ఫిబ్రవరి 11 నుండి

21వ తేదీ వరకు 11 రోజులపాటు ఎంతో వైభవంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం నాడు ఈవో ఎస్ లవన్న ఆలయ అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సమావేశంలో ఆలయ ఇంజనీరింగ్ అధికారులు ఆలయ ఏఈఓ లు స్థానిక తాసిల్దారు మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రాథమిక ఆరోగ్య శాలావైద్యులు సమావేశంలో పాల్గొన్నారు మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలాగా అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ,ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శివ స్వాములకు ప్రత్యేకంగా క్యూలైన్ల ద్వారా దర్శనాలు స్వామి అమ్మవార్ల వాహన సేవలు ఉత్సవాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక అలంకరణలు వాహన సేవలు గ్రామోత్సవం అన్ని కూడా ఆగమ శాస్త్రానుసారంగా సాంప్రదాయం సారంగా నిర్వహించాలని ఆలయ అధికారులకు ఈఓ సూచించారు. మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండే లాగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలాగా ఉత్సవాల ముందు నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

CHANGE OF NAME

I KHAZI ZARINA SULTANA (old name) W/o KHAZI MOHAMMED GHOUSE, H. No. 17-45C, Khazi Street, Fort, Nandyal-518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name KHAZI ZARINA SULTANA (old name) TO KHAZI ZARINA BEGUM (new name) and known as KHAZI ZARINA BEGUM

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 08, జనవరి 2022

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

విశాలాంధ్ర-దేవనకొండ : విద్యార్థులు లక్ష్యంతో చదువాలన్ని ఎమ్మీఈఓ రంగస్వామి,ఎస్సై భూపాలుడు అన్నారు.స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు కరస్పాండెంట్ కాకర్ల. లక్ష్మణస్వామి అద్వర్యంలో ఫ్రెషర్స్‌డే ను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్య సాదనతో ఉండాలని ,సామాజిక భాధ్యతతో ఉంటూ తమ కుటుంబానికి తోడ్పాటునందించేలా ప్రవర్తనతో మెలగాలన్నారు.గ్రామీణా ప్రాంతాలలో డిగ్రీ స్థాయి వరకు ఉండటంతో విద్యార్థినీ ,విద్యార్థులు సద్వినియోగం చేసుకోని కళాశాలకు, గ్రామానికి జిల్లాలో మంచిపేరు తీసుకురావాలని ఎపిజి బ్యాంకు మేనేజర్ రామకృష్ణ అన్నారు.డిగ్రీలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలను అందజేశారు.ఆనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ప్రిన్సిపాల్ నరేష్, టీచర్ మహ్మమద్ భాష ,నరసింహులు,అద్యాపకులు , పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి తక్షణమే రూ. 5 లక్షలు కేటాయించాలి

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : ప్రభుత్వం సెంటు స్థలంలో నిర్మిస్తున్న జగనన్న ఇంటికి ప్రభుత్వం తక్షణమే ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.పంపన గౌడ్,జి.రంగన్న తెలిపారు. అనంతరం సిపిఐ ఎమ్మిగనూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మిగనూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాజీవ్ అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజాసంక్షేమాన్ని విస్మరిస్తుందని వారు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా సంక్షేమ పథకాలకు షరతులు పెట్టకుండా హామీలు ఇచ్చి,అమలు చేయడంలో షరతులు విధించడం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేయడం తప్ప మరొకటి కాదని సందర్భంగా వారు తెలిపారు. అధిక వర్షాలతో నష్టపోయిన రైతన్న ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, అదేవిధంగా కల్తీ విత్తనాలు మాఫియా అరికట్టడంలో ప్రభుత్వ ఉదాసీనత వివరించడం చాలా సిగ్గుచేటని, నష్టపోయిన రైతాంగ కుటుంబాలను ఆదుకోవడానికి నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పోరాటానికి సిపిఐ సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు వాళ్ల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి బీటీ చిన్నన్న, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం సత్తన్న,సిపిఐ మండల నాయకులు తిమ్మ గురుడు, నరసింహులు, వెంకటేశు,నరసింహ, పురుషోత్తం రెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి సమివుల్లా, రామంజి,సుంకన్న పాల్గొన్నారు.

శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-పత్తికొండ: జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలను శనివారం మండల పరిషత్ సమావేశం భవనంలో ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా దేవనబండ, లింగనేని దొడ్డి రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే అన్ని గ్రామాలలో జరుగుతుందని, ఈ సర్వే పూర్తయితే ఎటువంటి భూ వివాదాలు, సమస్యలు చోటు చేసుకోకుండా రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు పత్తికొండ, తుగ్గలి మండల తహసిల్దార్ లు విష్ణు ప్రసాద్, రవి, ఎంపీడీవో పార్థసారథి, సర్పంచ్ కొమ్ము దీపిక, ఎంపీపీ నారాయణదాసు, జెడ్పిటిసి ఉరుకుందమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

న్యాయబద్ధంగా కొనుగోలు చేశాం

విశాలాంధ్ర- పత్తికొండ: చిన్నహుల్తి గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 150/3 లో 5 ఎకరాల 5 సెంట్ల భూమిని న్యాయబద్ధంగానే కొనుగోలు చేశామని వైస్ ఎంపీపీ బలరాముడు, వైసిపి నాయకులు బాబు రెడ్డి లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 150/3,5 ఎకరాల 5 సెంట్లుభూమిని కిష్టప్ప భార్య వెంకట సుబ్బమ్మ ద్వారా కొనుగోలు చేసి న్యాయబద్ధంగానే రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని, అయితే హొసూరు గ్రామానికి చెందిన మాల నారాయణ కుటుంబం ఆ భూమి మాది అంటూ, అధికార పార్టీ నాయకులు భూకబ్జాలకు పాల్పడు తున్నారు అంటూ అనవసరమైన ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. తాము ఎవరిని కులం పేరుతో దూషించలేదని, శుక్రవారం జరిగిన ఘర్షణ స్థానిక ఎమ్మెల్యేకు ఏమాత్రం సంబంధం లేదని, కేవలం మేము కొనుగోలు చేసిన ఆస్తి పై మాత్రమే పోరాడుతున్నామని తెలిపారు.

స్మశాన వాటికకు గేటు ఏర్పాటు

విశాలాంధ్ర-పెద్దకడబూరు :మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో ఎస్సీ స్మశాన వాటికకు మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ తిక్కా రెడ్డి సహకారంతో రూ.40 వేలతో గేటు ఏర్పాటు చేయడం జరిగింది. స్మశాన వాటికకు గేటు ఏర్పాటు చేయు విషయాన్ని టిడిపి టౌన్ అధ్యక్షుడు వీరేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఈరన్న ఇంచార్జీ తిక్కారెడ్డి దృష్టికి తీసుకెళ్లిన తక్షణమే స్పందించి స్మశాన వాటికకు గేటు ఏర్పాటుకు సహాయం చేసిన తిక్కారెడ్డికి కాలనీ వాసులు శనివారం కృతజ్ఞతలు తెలిపారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగబడులు

విశాలాంధ్ర-సి.బెళగల్ : రైతులు వేసిన పంటలలో సేంద్రియ ఎరువుల వాడకంతో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముడుమాల, కొండాపురం గ్రామాల లో ఉన్న రైతు భరోసా కేంద్రాలను ఆయన సందర్శించి అనంతరం రైతులు సాగుచేసిన మొక్కజొన్న, మిరప, ఉల్లి పంటలను ఆయన రైతులతో కలిసి పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించి పురుగుమందులు లేకుండా సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా నాణ్యమైన అధిక దిగుబడి సాధించవచ్చు అని రైతులకు తెలియజేశారు. వ్యవసాయ సిబ్బంది నాగన్న, వెంకటేష్ అలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఉదయ్, లావణ్య, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలలో వసతుల కొరత లేకుండా చుడాలి

విశాలాంధ్ర-దేవనకొండ పాఠశాలలో వసతుల కొరత లేకుండా చుసుకోవాలని ఎమ్మీఈఓ రంగస్వామి మండలంలోని పాఠశాల హెచ్ఎంలకు సుచించారు.స్థానిక ఎమ్మీఈఓ కార్యాలయ సమావేశ భవనంలో హెచ్ఎం లతో పాఠశాలల అభివృద్దిపై సమావేశం నిర్వహించారు.పాఠశాలలో మౌలిక వసతులు, పరిసరాల పరిశుభ్రత ,అభివృద్ది కోరకు తీసుకోవాల్సిన సుచనలు తేలియజేశారు.పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చుసుకోవాలన్నారు.

బీజేపీ నేత దారుణ హత్య

విశాలాంధ్ర-కౌతాళం: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని నది తీర గ్రామమైన కుంభలనూరు గ్రామంలో శనివారం సాయంత్రం పాత కక్షలు భగ్గుమనడంతో బిజెపి నేత ఈడిగా శివ కుమార్ గౌడ్ (42)దారుణ హత్యకు గురి అయ్యారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కుంభలూరు

గ్రామంలోని కల్లు దుకాణం వద్ద కల్లు విక్రయం చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు కొడవళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తల భాగంపై ఎక్కువగా గాయం కావడంతో శివ అక్కడికక్కడే కుప్పకూలాడు. సంఘటన తెలుసుకున్న ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. హుటాహుటిన అంబులెన్స్ లో ఆదోనికి తరలించిన ప్రయోజనం లేకపోయింది. శివ కుమార్ గౌడ్ గతంలో వైసీపీ పార్టీలో ఉంటూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వారు. అయితే స్థానిక నాయకునితో విభేదాలు , మనస్పర్థలు రావడం తో ఇటీవలే బిజెపి పార్టీలోకి సభ్యత్వం తీసుకున్నా డు. హత్యకు వర్గ విభేదాలు కారణమా అంటూ పుకార్లు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ప్ర శాంతంగా ఉన్న పల్లెల్లో దారుణ హత్య సంఘటనలతో ఉలిక్కి పడుతున్నాయి. ఇలాంటి సంఘటనలు పునావృత్తం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

14 మందిపై కేసు నమోదు

విశాలాంధ్ర- కౌతాళం రూరల్: కౌతాళం పోలీస్ స్టేషన్ పరిధిలోని హాల్వి గ్రామానికి చెందిన 14 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన బిజెపి పార్టీకి చెందిన దేవ రెడ్డి, వైసీపీ పార్టీకి చెందిన చంద్ర అనుచరులు శుక్రవారం రాత్రి ఒకరిపై ఒకరు దూషించుకొని దాడులకు పాల్పడడం జరిగిందన్నారు. ఈ దాడిలో ఇది వర్గాల కు చెందిన పలువురికి గాయాలు కావడం జరిగింది అన్నారు. సమాచారం అందుకొని వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా నివారించడం జరిగిందని వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన పార్టీలకతీతంగా చట్టం పరంగా కఠిన శిక్షలకు గురి అవుతారని హెచ్చరించారు. దేవ రెడ్డి మరో ఐదు మంది, చంద్ర మరో ఏడు మందిపై కేసు నమోదు చేసి గ్రామంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.

15 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని 'పంచాయతీ'

▸ వేధిస్తున్న పారిశుధ్య సమస్య ▸ పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

విశాలాంధ్ర-గూడూరు : పేరుకే నగర పంచాయతీ కానీ మారుమూల గ్రామం కన్నా అద్వానం . ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్నారు కానీ అభివృద్ధికి నోచుకోవడం లేదు. వివరాలోకెళితే అధికారుల పర్యవేక్షణ లోపం సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా గూడూరు నగర పంచాయతీ సమస్యలకు అడ్డాగా మారింది. గూడూరు నగర పంచాయతీగా ఏర్పడి 15 సంవత్సరాలు దాటిన అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. పట్టణంలో ఎటు చూసినా పారిశుధ్యం సమస్య రహదారుల సమస్య డ్రైనేజీ సమస్య తీవ్రంగా నెలకొంది. పందులకు స్వైన్ ఫీవర్ వ్యాపించిన కారణంగా వాటి మరణాలు ఎక్కువయ్యాయి. పందుల పెంపకదారులు వాటి మృతదేహాలను శాంతినగర్ సమీపంలో ఎక్కడపడితే అక్కడ పారవేయడంతో వాటి దుర్వాసన కాలనీ ప్రజలను వేధిస్తోంది. కాలనీ ప్రజలు అధికారులకు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోకపోవడంతో నేరుగా కాలనీ ప్రజలు అధికారుల వద్దకే వెళ్లి సమస్యను వారి దృష్టికి తీసుకుని వచ్చారు. దీనికి తోడు కార్యాలయంలో సిబ్బంది ఎక్కువ పని తక్కువ కావడంతో అధికారులు, సిబ్బంది కుర్చీలకే పరిమితమై సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. పట్టణంలో ఎటు చూసినా అక్రమ కట్టడాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, జరుగుతున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నగర పంచాయతీలో సిబ్బంది సమయానికి రాకపోయినా ప్రజల ఫిర్యాదులను పట్టించుకోకపోయినా వారిని ప్రశ్నించేవారు కరువయ్యారు. నగర పంచాయతీగా ఏర్పడి ఏళ్లు గడుస్తున్న ఇప్పటికీ నూతన కార్యాలయం, వాటర్ ట్యాంకుల నిర్మాణాలు మొండి గోడలకే పరిమితమయ్యాయి. సిబ్బంది ఎక్కువ కావడంతో వారికి వేతనాలు ఇవ్వలేక అధికారులు తప్పించుకు తిరిగే దుస్థితి ఏర్పడింది.అధికారులు నిద్ర వ్యవస్థలో ఉండి ఎన్నో అక్రమ నిర్మాణాలు అక్రమ వెంచర్లు ఏర్పడి నగర పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న వారు మాత్రం ఏమీ

తెలియనట్లుగానే వ్యవహరిస్తున్నారు. ప్రజలపై మాత్రం మోయలేనంత ఇంటి పన్నులు కొళాయి పనులు పెంచేస్తూ వారి ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారు. అక్రమార్కుల అక్రమ నిర్మాణాలను అక్రమ వెంచర్లకు మాత్రం అనధికారికంగానే వత్తాసు పలుకుతూ సహకారాలు అందిస్తున్నట్లుగా ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనికి తోడు పారిశుధ్యం సమస్య తీవ్రం కావడంతో ప్రజలు అనారోగ్యాలకు గురికావాల్సిన దుస్థితి ఏర్పడింది. స్థానిక శాంతినగర్ కాలనీలో పందుల కలేబరాలు ఎటు చూసినా దర్శనం ఇస్తూ దుర్వాసనను వ్యాపింపజేస్తున్నాయి. నగర పంచాయతీ అధికారులు సిబ్బంది కుర్చీలకే పరిమితమై అభివృద్ధిని మాత్రం ముందుకు సాగనివ్వకుండా గూడూరు నగర పంచాయతీని చెత్త కుప్ప తొట్టిల తయారు చేస్తున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని సమస్యల వలయంగా మారిన గూడూరు నగర పంచాయతీని అభివృద్ధి వైపు నడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతి ఇంటికి మంచినీరు సరఫరా

ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

విశాలాంధ్ర-కౌతాళం రూరల్ : గ్రామంలోని ప్రతి ఇంటికి మంచినీరు సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఉప్పర హాల్, కుంటనహాళ్ గ్రామాలలో జల జీవన్ పథకం లో భాగంగా మంచినీటి సరఫరా కోసం ఓ హెచ్ ఆర్ నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఉప్పర హాల్ గ్రామంలో50 లక్షల రూపాయలతో మంచినీటి సరఫరాకు నిధులు మంజూరు కావడం జరిగిందని త్వరలోనే పనులు చేపట్టి ప్రతి ఇంటికి మంచినీటి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కుంటున్నారు గ్రామానికి1.56 కోట్ల రూపాయలతో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఓ హెచ్ ఆర్ తో పాటు గ్రామంలో పైప్ లైన్ ద్వారా ప్రతి వీధిలో మంచినీటి సౌకర్యం కల్పించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు.

తుంగభద్ర డ్యామ్‌లో ఇన్‌ఫ్లో నిల్

విశాలాంధ్ర-హొళగుంద : ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలకు వరదాయినిగా ఉండే తుంగభద్ర డ్యాం లో ఇన్ఫ్లో శనివారం నిల్ అయింది గత జూన్ నెల నుండి డ్యామ్ లో నీటి ప్రవాహం ఎక్కువగా ప్రవహించి జనవరి నెల వరకు డ్యామ్ లో నీటి ప్రవాహం ప్రవహిస్తూ వచ్చాయి. డ్యాం పూర్తిగా నిండడంతో ఆయకట్టు భూములకు ఖరీఫ్ సీజన్ రవి సీజన్లకు అధికారులు డ్యాం నీటిని విడుదల చేశారు. డ్యాం నీటిమట్టం పూర్తిస్థాయిలో 16 33 అడుగులు కాగా ఇప్పటికే 1623 అడుగులు నీరు లభ్యతగా ఉన్నాయి 70 టీఎంసీల నీరు నిల్వ ఉన్నాయి. ఎల్ బి ఎం సి కాల్వకు 36 95 క్యూ సెక్స్ నీటిని అధికారులు విడుదల చేశారు. పవర్ కెనాల్ కు 27 12 క్యూ సెక్స్ నీటిని వదిలారు జిందాల్కు 30 టీఎంసీ హెచ్ఎల్సీ కెనాల్ కు 16 69 క్యూ సెక్స్ నీటిని విడుదల అయ్యాయి. గత ఏడు నెలల నుండి డ్యామ్ లో నీటి ప్రవాహం ప్రవహిస్తూ నీటితో డ్యాం కళకళలాడింది. వర్షాలు సమృద్ధిగా కురవడం వల్ల రైతులు ఖరీఫ్ రబి సీజన్ పంటలను పండించుకున్నారు. రెండు సీజన్లకు నీటిని విడుదల చేయడం వల్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. రబి పంటల కోసం రైతు నారుమడులను చదును చేసి నీటిని మళ్లించి వరి నాట్లను నాటారు వరి నాట్ల పనుల్లో రైతులు బిజీగా కనిపించారు. ఎల్ఎల్సీ దిగువ కాలువ నిండుగా ప్రవహించడం వల్ల సాగు త్రాగునీటి కొరత లేకుండా పోయిందని అధికారులు తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-హొళగుంద : హొళగుందలో జగనన్న ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎండిఓ దాస నాయక్ అధికారులకు ఆదేశించారు. జగనన్న కాలనీలఇండ్ల నిర్మాణాన్ని శనివారం ఎండిఓ దాసా నాయక్ హౌసింగ్ ఏఈ వర్మ ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా సర్పంచ్ రంగమ్మ తనయుడు పంప వైకాపా నాయకుడు శేషప్ప పరిశీలించారు ఎండిఓ దాసనాయక్ మాట్లాడుతూ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటిని నాణ్యతతో నిర్మించి ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. జగనన్న ఇండ్లు నిర్మించుకోవడానికి లబ్ధిదారులు ముందుకు రావాలని అన్నారు థర్డ్ పార్టీ ద్వారా నిర్మించే ఇళ్లను తనిఖీ చేశారు. రోడ్డుకు ఎత్తుగా ఇండ్లను నిర్మిస్తే ముందు ఎలాంటి సమస్యలు రావని అందుకోసం ఇంటిని ఎత్తుగా నిర్మించాలని అధికారులను కోరారు ఎండిఓ వెంట హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ గంగమ్మ తదితరులు పాల్గొన్నార్లు

ప్రతి పథకం పేదల చెంతకు

విశాలాంధ్ర-కౌతాళం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం పేదల చెంతకు చేరుతుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

అన్నారు. శనివారం ఉదయం మండల పరిధిలోని ఉపరాహాల్ గ్రామంలో"గడపగడపకు రాష్ట్ర ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుపై విచారించారు. అనంతరం ఏర్పాటుచేసిన గ్రామసభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రైతులను పట్టిపీడిస్తున్న ఆయకట్టు రస్తాను నిర్మించి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. మండల అధ్యక్షులు అమరేష్, ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ కమిటీ చైర్మన్ నాగరాజ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి దాట్ల కృష్ణంరాజు, వీర సేనారెడ్డి ,వైసిపి జిల్లా కార్యదర్శి ఆత్రి గౌడ్, వైసిపి నాయకులు ప్రహ్లాదాచారి, ఏకాంబర రెడ్డి, గురునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఒలంపియాడ్ పరీక్షలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : శ్రీ చైతన్య-1 పాఠశాలకు చెందిన 138 మంది విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షలకు ఎంపికైనట్లు శనివారం ప్రిన్సిపల్ గౌసియా ఖనమ్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఒలింపియన్ పరీక్షల్లో 265 మంది విద్యార్థులు పాల్గొనగా 138 మంది ఎన్నికయ్యారన్నారు. ఏటిఎస్ఓ లో 11, ఇటిఎస్ఓ లో 27,జిటిఎస్ఓ లో 81,ఎమ్టిఎస్ఓ లో 50,ఎంటిఎస్ఓ లో 19 ఎంపికైనట్లు వివరించారు.ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ,ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ ఉన్నత స్థాయి శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏజియం సురేష్,ఆర్ఐ రంగారెడ్డి,అకడమిక్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు,ఏవో అశోక్, డీన్ చిట్టిబాబు,ఒలంపియాడ్ ఇన్చార్జ్ అశోక్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైను ఏర్పాటు

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలోని ఎస్సీ ప్రాథమిక పాఠశాలకు ఎంపీపీ నిధులతో తాగునీటి పైపులైను వేయడం జరుగుతుందని ఎంపీడీఓ వెంకట రమణప్ప తెలిపారు.శనివారం కల్లుకుంట గ్రామంలోని ఎస్సీ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. వారు గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్ తో కలిసి విద్యార్థులు , ఉపాధ్యాయులతో మాట్లాడారు. తాగునీటి కోసం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సర్పంచ్ తమ దృష్టికి తెచ్చారన్నారు. ఈ విషయాన్ని ఎంపీపీ, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎంపీపీ తన 15వ ఆర్థిక సంఘం నిధులు నుంచి లక్ష రూపాయలు తాగునీటి పైపులైను కోసం మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో త్వరలోనే పాఠశాలకు తాగునీటి వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మన బడి నాడు - నేడు కింద మంజూరైన రెండో దశ పనులను పరిశీలించడం జరిగిందన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-ఆస్పరి : ములుగుందం గ్రామంలోనే ఎస్సీ, బీసీ కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని శుక్రవారం గడపగడప కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గుమ్మనూరు జయరామ్ కు

ఏఐవైఎఫ్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా డ్రైనేజీ మురికి నీటి సమస్యతో జనం ఇబ్బందిపడుతున్నారన్నారు. వర్షం వస్తే డ్రైనేజీ నీరు ఇళ్లలోకి వస్తుందని, తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధాన రహదారి సీసీ రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో వర్షపు నీరు గ్రామంలో నీరు రోడ్ల మీదకు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సచివాలయ వ్యవస్థ, వలంటరీలు వచ్చినా సమస్యలు పరిష్కారం కావడం లేదని, ఎస్సీ, బీసీ కాలనీల ప్రజలు పలుమార్లు మండల స్థాయి అధికారులు, పంచాయితీ పాలకుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మురికి నీరు రోడ్ల మీదుగా ఇల్లు ముందు వచ్చి ఆగడం వల్ల విష జ్వరాలు వచ్చి ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు. అలాగే ఇటీవల కురిసిన వర్షాలు వదల వల్ల ములుగుందం మజారా గ్రామమైన పలుకూరుబండకు వెళ్ళు రహదారి బ్రిడ్జి పూర్తిగా ధ్వంసం కావడంతో రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ గ్రామ కార్యదర్శి దస్తగిరి, రామంజిని, ఏఐవైఎఫ్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేతపై సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-మద్దికెర:మండల కేంద్రమైన మద్దికెర గ్రామ శివారులో రేషన్ బియ్యం పట్టుకున్న విషయం తెలిసిందే దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని టిడిపి కర్నూల్ పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు డిమాండ్ చేశారు. శనివారం ఆయన సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వాలు రేషన్ బియ్యం పంపిణీ చేస్తుంటే అలాంటి బియ్యంతో వ్యాపారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.మండలంలో గతంలో కూడా ఎన్నోసార్లు రేషన్ బియ్యం పట్టుకున్న సంఘటనలు ఉన్నాయి.అయితే 200 క్వింటాళ్లు పైగా బియ్యం సంచులను పొలాల్లో ఎందుకు వదిలేశారో ఇంత పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తుంటే అధికారులకు తెలియడం లేదా అని ప్రశ్నించారు.దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో వేమారెడ్డి,తిరుపాలు, శివప్రసాద్,మాస్టర్ ట్రైలర్,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

డిఎన్‌టి హాస్టల్ ను కొనసాగించాలి

విశాలాంధ్ర-దేవనకొండ రూరల్ : మండల కేంద్రంలో హాస్టల్ వసతి లేక గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి చదువుకునే విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా

ఉన్నందున మండల కేంద్రంలో విద్యార్థులకు అనుగుణంగా హాస్టల్ ను ప్రారంభించే చర్యలు చేపట్టాలని పత్తికొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో) మోహన్ దాస్ గారికి ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు, భాస్కర్ లు కోరారు. ఈ సందర్భంగా శనివారం దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం నందు విద్యార్థి ,యువజన సంఘాల నాయకులు మండల విద్యారంగ సమస్యలపై ఆర్డీవో కు వినతి పత్రం అందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు రామాంజనేయులు, విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-కర్నూల్ లీగల్ : కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట కొత్త పెన్షన్లు పంపిణీ చేసిన పాణ్యం శాసనసభలు కాటసాని రాంభూపాల్ రెడ్డి శనివారం మండల కార్యాలయం ఎదుట సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశానికి అధ్యక్షతన ఎంపీడీవో రమణమూర్తి, ఎంపీపీ బోయ శారద అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ,డిప్యూటీ మేయర్ సిద్ది రెడ్డి రేణుక, జడ్పిటిసి ఆలా ప్రభాకర్ రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు భాగంగా ప్రతి సంవత్సరం పింఛన్లు పెంచుతూ అందరికీ ఒకటో తారీకునే ఉదయాన్నే పంపిణీ చేయడం ఎంతో గర్వకారణం అన్నారు వైసీపీ సింగల్ విండో అధ్యక్షుడు శివశంకర్ రెడ్డి, కే డి సి సి బ్యాంకు డైరెక్టర్ రమణారెడ్డి, సర్పంచులు మద్దిలేటి, ఉలిందకొండ వైఎస్ఆర్సిపి నాయకులు రమణారెడ్డి, మార్కాపురం సర్పంచ్ మద్దిలేటి, మండల ఉపాధ్యక్షులు చంద్రారెడ్డి, మునిస్వామి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్పెషల్ ఆఫీసర్ మహబూబ్ బాషా, వెలుగు అధికారులు శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : స్థానిక సెయింట్ జోసెఫ్ కళాశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి.కల్చరల్, లిటరరీ యాక్టివిటీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్స్ కళాశాల పరిపాలన అధికారి శౌరీల రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శాంత, సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ స్కూల్ ప్రిన్సిపల్ ఐశ్వర్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు పండుగ విశిష్టతపై అవగాహన కల్పించేందుకే ముందస్తు వేడుకలు నిర్వహించామన్నారు. అనంతరం గాలిపటాల, ముగ్గుల పోటీల విజేతలకు వారు బహుమతులను ప్రధానం చేశారు.కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఆశా పర్వీన్, విద్యుల్లత, వాసవి సరళి, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు